# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి
సంపుటి: 2 సంచిక: 233

మంగళవారం,
జూన్ 25, 2024

పేజీలు: 8
వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ముఖ్యమంత్రి వెంట ఉన్న లోక్ సభ ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి,బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

హైదరాబాద్ జూన్ 24:: ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ( IPASE) MAY /JUNE 2024 కు సంబంధించిన మొదటి , రెండో సంవత్సర ఫలితాలను సచివాలయంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా విడుదల చేశారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ మొదటి సంవత్సరానికి సంబంధించి మొత్తం 2,54,498 (జనరల్ ) పరీక్షలు రాయగా అందులో 1,62,520 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు (63.86%). ఒకేషనల్ కోర్సులో 18,913 మంది విద్యార్థులు హాజరు కాగా 10,070 (53.24% ) మంది ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరానికి



సంబంధించి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షకు 1,38,477 (జనరల్) మంది రాయగా అందులో 60,615 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు (43.77%). ఒకేషనల్ కోర్సుల్లో 15,136 మంది విద్యార్థులు హాజరు కాగా 7,737 (51.12%) విద్యార్థులు పాస్ అయ్యారు.

## తెలుగు ప్రజల జీవితాల్లో

# వెలుగులు నిండాలి

- శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఆశించాను
- శ్రీశైలం హైడల్ ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి సమీక్ష
- తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు
- శ్రీశైలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ : ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్న వారి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యుల తో పాటు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, ఋతుపవనాలు బలంగా వీచాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవుని ప్రార్థించాను అని తెలిపారు. కరువు కాటకాలు అనేవి లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు. నాటి కాంగ్రెస్ పెద్దలు ముందుచూపుతో నిర్మించిన బహుళార్థక సార్థక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయి. అమర జీవులకు నివాళులు అన్నారు. శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యధిక స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, 2029-30 వరకు కావలసిన విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

### జనగామ కలెక్టరేట్ భవనంపైకి ఎక్కి రైతు ఆత్మహత్యాయత్నం

### భూ వివాద పరిష్కార జాప్యంపై మనస్తాపం

హైదరాబాద్ : తన భూ సమస్య పరిష్కారంలో జరుగుతున్న జాప్యం పట్ల ఆవేదనకు గురైన ఓ రైతు కలెక్టరేట్ భవనంపైకి ఎక్కి పురుగుమందు సేవించి ఆత్మహత్య యత్నంకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. జనగామ మండలం పసరమట్ల గ్రామానికి చెందిన రైతు నిమ్మల నర్సింగ్‌రావు సోమవారం కలెక్టరేట్‌లో జరిగే గ్రీవెన్స్ కోసం వచ్చాడు. తాను బతికి ఉండగానే చనిపోయానంటూ తన భూమిని అధికారులు ఇతరులకు పట్టా చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందు సేవించాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా నర్సింగరావు పలుమార్లు కలెక్టరేట్ దగ్గర నిరసన తెలిపాడు. తన ఆవేదనను అధికారులు పట్టించుకోకపోవడంతో విసుగెత్తి ఇవాళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. నర్సింగ్‌రావును చికిత్స కోసం జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో సుదీర్ఘంగా నెలకొన్న భూ వివాదాలకు అడ్డం పడుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## వరుస జంపింగ్




హైదరాబాద్ : వరుస జంపింగ్ తో BRS ఉక్కిరిబిక్కిరి ఎమ్మెల్యేల వలసలు BRS ని ఉక్కిరిబిక్కిరిచేస్తున్నాయి. గతంలోనే ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీనివీడగా, తాజాగా మరో ఇద్దరు గుడ్ బై చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడాగెలుచుకోలేకపోయింది. దీంతో పార్టీ నుంచి వలసలుఇంకా పెరుగుతాయని, పలువురు శాసనసభ్యులు కారు దిగుతారని చర్చ జరుగుతోంది.

### బేగంపేట్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్ జూన్ 24 : బేగంపేట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఆగంతకులు మెయిల్‌తో బాంబ్ స్కాడ్ బృందాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే బేగంపేట విమానాశ్రయంలో బాంబ్ డాగ్ స్కాడ్‌తో తనిఖీలు చేపట్టారు. జూన్ 23న దుబాయ్ విమానానికి బాంబు పెట్టారని బెదిరిస్తూ ఢిల్లీ విమానాశ్రయానికి ఓ బాలుడు ఇ మెయిల్ పెట్టిన విషయం తెలిసిందే.

## పిల్లలకు ఆ హక్కును నిరాకరించలేము

# టీసీలపై హైకోర్టు వ్యాఖ్యలు

### స్కూల్ ఫీజు చెల్లించినంత మాత్రాన పిల్లలు ఒక స్కూల్ నుంచి టీసీ పొందే హక్కును తిరస్కరించలేరుతెలంగాణ హైకోర్టు

హైదరాబాద్ : ఏ కారణం చేతనైనా ఒక పాఠశాల నుండి బదిలీ సర్టిఫికేట్ (టిసి) పొందే హక్కును పాఠశాల అధికారులు కేవలం పాఠశాల ఫీజు బకాయి ఉన్నందున తిరస్కరించలేరని తెలంగాణ హైకోర్టు వ్యాఖ్యానించింది. తమ పిల్లలకు టీసీలు ఇవ్వకుండా పాఠశాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లో .....కోర్టు ఈ విధంగా పేర్కొంది. జస్టిస్ సురేపల్లి నంద సింగిల్ బెంచ్ ఇలా వ్యాఖ్యానించింది, పిల్లలు ఏ కారణం చేతనైనా బదిలీ ధృవీకరణ పత్రాలు పొందే హక్కును పాఠశాల యాజమాన్యం అధికారులు తిరస్కరించలేరు. వాస్తవ నేపథ్యం - పిటిషనర్లు గోదావరిఖనిలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మరియు వారందరూ ప్రతివాది పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసిస్తున్నారు మరియు గతంలో పేర్కొన్న పాఠశాలలో ప్రవేశం పొందారు. పిటిషనర్ల ప్రకారం, ప్రతివాది పాఠశాల వారి పిల్లలకు టిసి ఇవ్వలేదు మరియు అదే జారీ చేయడానికి బ్యాలెన్స్ ఫీజు చెల్లింపు కాకుండా అదనంగా చెల్లించమని వేధించింది. దీనితో టీసీ లేకుండా వారి హృదయపూర్వక అభ్యర్థన మేరకు, ఇతర పాఠశాల వారి పిల్లలను వారి పాఠశాలలో చేర్చడానికి అంగీకరించింది, వారికి త్వరగా %ఐజ% ఇవ్వబడుతుంది. కాగా, పిటిషనర్లు తమ పిల్లలకు టీసీలు ఇవ్వాలని కోరగా, స్పందించిన పాఠశాల అదే విధంగా జారీ చేయడంలో విఫలమై, పదే పదే అక్రమ డిమాండ్లను ఆశ్రయించింది. - పై విషయంలో హైకోర్టు ఇలా పేర్కొంది, "వివాదంలో ఉన్న మొత్తాన్ని పిటిషనర్ చెల్లించనంత వరకు 6వ ప్రతివాది బదిలీ సర్టిఫికేట్‌ను నిలిపివేయలేరని ఈ కోర్టు అభిప్రాయపడింది. విద్యార్థి సర్టిఫికేట్ అతని/ ఆమె ఆస్తి కాబట్టి విద్యార్థుల సర్టిఫికేట్‌పై ఎటువంటి తాత్కాలిక హక్కు లేదు. పిటిషనర్ల పిల్లల సర్టిఫికేట్‌లను నిలిపివేయడాన్ని ప్రతివాది పాఠశాల సమర్థించడం లేదని కోర్టు పేర్కొంది. అందువల్ల పిటిషనర్ల పిల్లలకు రెండు వారాల వ్యవధిలో టీసీ ఇవ్వాలని ప్రతివాద పాఠశాలను ఆదేశించింది.




### చెంచు మహిళ ఈశ్వరమ్మ ఘటనలో కొత్త కోణం

నాగర్ కర్నూల్ జూన్ 24 : చెంచు మహిళ ఈశ్వరమ్మ ఘటనలో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. భూమి అమ్మడం లేదని 20 రోజుల క్రితం ఈశ్వరమ్మ మామ నాగన్నను హత్య చేసిన విషయం ఇవాళ వెలుగు చూసింది . చెంచుల భూముల పై కొంత మంది గ్రామస్థులు కన్నేశారు. ఈ నెల 3న ఈశ్వరమ్మ చిన్నమామ కాట్రాజు నాగన్న (56)కు చెందిన 2.5 ఎకరాల భూమిని బండి వెంకటేష్ ఎకరా రూ. 20 లక్షలు పలుకుతుండగా రూ. 4.5 లక్షల చొప్పున ఇవ్వాలని ఒత్తిడి చేశాడు. అందుకు నాగన్న ఒప్పుకోకపోవడంతో గ్రామ శివారులో అతడిని హత్య చేశారు. శవ పరీక్ష నిర్వహించకుండానే అంత్యక్రియలు చేశారు. భూతగాదా నేపథ్యంలో నాగన్నను హత్య చేసి ఉంటారనే ఆరోపణలు వస్తున్నాయి. చెంచుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి భూమిని దక్కించుకునేందుకు నాగన్న హత్య చేసేందుకు కూడా వెనకడలేదన్న అనుమానాలు వ్యక్తవుతున్నాయి. చెంచు మహిళ ఈశ్వరమ్మ భూమిని కౌలు తీసుకున్న వ్యక్తులు ఆమెపై పాశవికంగా దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. నాగర్ కర్నూల్ కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో బాధితురాలు చెంచు మహిళ ఈశ్వరమ్మ, భర్త ఈదన్న తమ వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. ఆ భూమిలో వెంకటేశ్ ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రం పెట్టుకోగా తన దగ్గరే ఈదన్న, బాధితురాలు ఈశ్వరమ్మ పని చేసేవారు. ఈశ్వరమ్మ పనికి రావడంలేదని ఆమె మర్మంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించి పాశవికంగా దాడి చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈశ్వరమ్మ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. నిమ్స్ లో ఈశ్వరమ్మను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. ఆమె కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ వైద్యులకు ఆదేశించారు

### ఎమ్మెల్యేల అనర్హత విషయంలో

### సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో బీఆర్ఎస్ పార్టీ

హైదరాబాద్ జూన్ 24 : 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుకున్న సంగతి తెలిసిందే. ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి మూడు నెలలు పూర్తికావొస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ చర్చించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం మూడు నెలల్లో అనర్హత పిటిషన్ పైన స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని నిబంధన ఉన్నది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని పేరా నెంబర్ 30, 33 ప్రకారం హైకోర్టు వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈనెల 27వ తేదీన హైకోర్టులో దానం నాగేందర్ అనర్హత అంశంపైన విచారణ ఉన్నది. హైకోర్టు వెంటనే న్యాయ ప్రకారం నిర్ణయం తీసుకొని%ా% దానం నాగేందర్ పైన అనర్హత వేటు వేయకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లేలా నిర్ణయం తీసుకుంది బీఆర్ఎస్ పార్టీ. దానం నాగేందర్‌తో పాటు ఇటీవల పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒకేసారి సుప్రీంకోర్టుకు వెళ్లాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

### జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి

హైదరాబాద్ జూన్ 24 : రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. ఒకేసారి 44 మంది అధికారులను ప్రభుత్వం ట్రాన్స్‌ఫర్ చేసింది. ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా సుల్తానియాను నియమించింది. ఆయనకు ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్యకార్యదర్శిగా కూడా ఆయన కొనసాగనున్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జీవో విడుదలచేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఆ స్థానంలో కొనసాగిన రొనాల్డ్ రోస్‌ను విద్యుత్ శాఖ కమిషనర్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయనకు జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు. చేనేత, హస్తకళల ముఖ్యకార్యదర్శిగా శైలజా రామయ్యను బదిలీ చేశారు. ఆమెకు హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.



# సామాన్య ఆర్టీఐ కార్యకర్త దగ్గర వైట్ రేషన్ కార్డు ఉన్నా కూడా25085 డిడి రూపంలో తీసుకున్న జిల్లా ఉపాధి కల్పన అధికారి మంచిర్యాల్ జిల్లా


Date: 24-06-2024

శ్రీయుత గౌరవ నీయులైన మంచిర్యాల జిల్లా ఉపాధికల్పన అధికారి గారికి నమస్కరించి వ్రాయునది.

విషయం : RTI Act- 2005 Date:10-04-2024 దరఖాస్తు , Latter No:RTI/4/48/2024 date:07.05.2024 ప్రకారం Rs.25085/- రూపాయల D.D చెల్లిస్తున్నాను సమాచారం ఇవ్వాలని విన్నపం.

ఆర్య !

మనవి ఏమనగా నేను నోముల రాజేందర్ గౌడ్ మందమర్రి నివాసిని .నేను తేది :10-04-2024 రోజున సమాచారం కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చెయ్యడం జరిగింది దానిని తేది:20-04-2024 రోజున మంచిర్యాల జిల్లా ఉపాధికల్పన అధికారి కార్యాలయానికి RTI ACT 2005 Section 6 (3) ద్వారా బదిలీ చేసినట్టు సమాచారం ఇచ్చారు. నేను కోరిన సమాచారానికి గాను ఒక్కో పేజీ కి 2. 50 నిర్ణయించి Rs.25,085/- రూపాయలు D.D మంచిర్యాల జిల్లా ఉపాధికల్పన అధికారి రూపకంలో చెల్లించాలని తేది 07-05-2024 రోజున నాకు లేఖను పంపించారు . నేను 20-06-2024 రోజున 22-05-2024 రోజున D.D No :069216 Rs . 25085/- చెల్లిస్తున్నాను . కావున నేను కోరిన సమాచారం నాకు ఇవ్వగలరు .

Note : నేను కోరిన సమాచారం నేను మీ కార్యాలయంలో స్వయంగా వచ్చి తీసుకుంటాను ,రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపించవద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను .

దరఖాస్తు దారు చిరునామా .
N.Rajendar Goud
Hno.19-27 Mandamarri,
Old Bus Stand,
OPP:Government Hospital M.M,
Dist:Mancherial,
Cell:7666829596

Copy to District collector
Mancheriyal

Office of the
District Collector
Mancherial HQRS IDOC NASPUR




తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూన్ 24: ఆర్టిఐ 2005ప్రకారం వైట్ రేషన్ కార్డుదారునికి ఫ్రీగా ఇవ్వాల్సిన జిరాక్స్ కాపీస్ డిడి అడిగిన మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి నీకు ఆర్.టి.ఐ చట్టం ద్వారా నీవు అడిగిన ఇన్ఫర్మేషన్ ఇవ్వాలంటే 25 వేల 85 రూపాయల డిడి తీసుకొని వస్తే మా ఆఫీస్ లో ఉన్నటువంటి 100 34 పేజీలు ఇస్తానని మంచిర్యాల జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కౌశికి వెంకటరమణ లెటర్ పంపడం జరిగింది దానికి స్పందించిన ఆర్ టి ఐ సామాజిక కార్యకర్త నోముల రాజేందర్ గౌడ్ మందమరి వాస్తవుడు 25 వేల 85 రూపాయల జిల్లా ఉపాధి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ గారికి అందజేయడం జరిగింది నాకు రిజిస్టర్ పోస్టు కాకుండా నేరుగా పదివేల 34 పేజీలను చేతికి ఇవ్వాలని రాజేందర్ గౌడ్ కలెక్టర్ గారిని కోరడం జరిగిందిగతంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశికి వెంకటరమణకౌశిక్ వెంకటరమణ మంచిర్యాల జిల్లాలో ఆర్ టి ఐ ద్వారా అడిగిన ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా ఏజెన్సీలపై ఎంక్వయిరీ చేయకుండా పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకొని బ్లాక్ లో ఉన్న ఏజెన్సీలకు మెడికల్ కాలేజీ కట్టబెట్టారు ఇతనిపై సి బి సి ఐ డి ఏసీ బి ద్వారా ఇంటలిజెన్స్ ఎంక్వయిరీ చేసి ఫోన్ కాల్ డాటాను ఇతని బీరువాలో ఉన్న దొంగ డాక్యుమెంట్లు మరి ఇతని సిస్టమును పరిగణలకు తీసుకొని ఆయన అక్రమంగా వసూలు చేసిన డబ్బులను అతని కుటుంబంపై కొడుకు ఎకౌంట్ నెంబరు అతని బ్యాంక్ అకౌంట్ అతని సాలరీని వెయిట్ చేసుకుని మరి ఇతను ఇంత లగ్జరీ కారులో డిస్టిక్ ఆఫీసర్గా తిరుగుతూ ఐదున్నర సంవత్సరాల నుండి కొన్ని లక్షల రూపాయలను ఏజెన్సీ వారి దగ్గర ఉండి తీసుకోవడం జరిగింది. నేను అతడు అడిగిన డిడి ఇద్దామని ఎన్నిసార్లు ఆఫీసుకు వెళ్లిన ఫోను కూడా చేసిన నేను తిరుపతిలో




ఉన్నానని లీవ్ లో ఉన్నానని టూర్ ప్రోగ్రాం లో ఉన్నానని ఇన్ని రోజులు కాలయాపన చేశారు మరి నీరుగా చూస్తే పాత కలెక్టర్ గారు ట్రాన్స్ఫర్ అయ్యారుమరి నేరుగా చూస్తే పాత కలెక్టర్ గారు ట్రాన్స్ఫర్ అయ్యారు. ఈయన రిటైర్మెంట్ కూడా అయింది. మరి కొత్త కలెక్టర్ గారు చొరవ తీసుకొని ఇతని మీద ఎంక్వయిరీ కి ఆదేశించాలని కలెక్టర్ గారికి మనవి.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లుఅధికారులను ఆదేశించారు.సోమవారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 206 దరఖాస్తులను అదనపు కలెక్టర్ రెవిన్యూ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. పెన్షన్-20, ఉద్యోగాల కొరకు,16 ధరణి-50, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు-50, ఇతర సమస్యలు-70 మొత్తం-206 దరఖాస్తులు ఈ ప్రజావాణి కార్యక్రమంలోజడ్పీ సీఈఓ ఎల్లయ్య,డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ బాధ్యతలో నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో తీవ్రతరం ఉంటుంది.

- ప్రజలకు అందుబాటులో లేని అధికారులను సహించం.
- మెదక్ పట్టణ, రూరల్ సిఐల బదిలీలు.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: ఉద్యోగ బాధ్యతలో నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో ఉద్యోగుల పట్లం కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని, ప్రజలకు అందుబాటులో లేని అధికారులను సహించబోమన్నారు. ఉద్యోగులు ప్రజలతో మమేకమై ప్రజలకు అన్ని విధాలుగా 24 గంటలు అందుబాటులో ఉండాలి. ఉద్యోగంలో నిర్లక్ష్యం వహించిన మెదక్ పట్టణ, రూరల్ ప్రభుత్వం ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పై స్థాయి అధికారులను సైతం ప్రభుత్వం బదిలీ చేయనుంది

# ఒకేసారి నాలుగు వేరియంట్ల దాడి.

- తెలంగాణకు డెంగీ ముప్పు.
- ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక.
- పట్టణీకరణ, వాతావరణ మార్పులతో దోమల ఇద్దరుంబన.
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: ఈ సీజన్లో తెలంగాణకు డెంగీ ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. కేసులు తీవ్రత ఈసారి ఎక్కువగా ఉంటుందని తెలిపింది. దేశంలో డెంగీ ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ ఉన్నట్లు పేర్కొంది. ఈ మేరకు డెంగీ తీవ్రతపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక నివేదిక విడుదల చేసింది. డెంగీలోని నాలుగు ప్రధాన వేరియంట్లు తెలంగాణలోనే కనిపిస్తున్నాయని వెల్లడించింది. డి ఈ ఎన్ వి వన్, డి ఈ ఎన్ వి టు, డి ఈ ఎన్ వి త్రీ, డి ఈ ఎన్ వి ఫోర్, ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. కొన్నిసార్లు రెండు మూడు విరియంట్లు కూడా ఒకేసారి దాడి చేసే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించింది. ఫలితంగా డెంగీ బాధితులు తీవ్రమైన ఇబ్బందులు పడతారు అని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రుల్లో అవసరమైన కిట్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 500 పైగా డెంగ్యూ కేసులు వెలుగు చూడడం గమన హారం.

## వైద్య పరీక్షలు కీలకం...

డెంగీ నిర్ధారణలో వైద్య పరీక్షలు కీలకం. కేవలం లేట్ లేట్ కౌంట్, డెంగీ స్ట్రిప్ టెస్ట్, వంటి వాటితో దీన్ని నిర్ధారించడం శాస్త్రీయం కాదని వైద్య, ఆరోగ్యశాఖ చెబుతుంది. విధిగా అందుబాటులో ఉండే ఐజిఎం పరీక్షలు చేయించాలి. ప్లేట్లెట్లు 20,000 లోపు పడిపోతే అది ప్రమాదకరంగా భావిస్తారు. 15000 కన్నా తగ్గితే డెంగీ షాక్... డెంగీ మరణాలు సంభవిస్తాయి. డెంగీ జ్వరం వస్తే తీవ్రతను తగ్గించేందుకు చల్లని నీటిలో స్పాంజీని ఉంచి శరీరాన్ని తుడవాలి. ఎలక్ట్రాలు పౌడర్, పండ్ల రసాలు, రోగికి ఇవ్వాలి. దీనివల్ల జల తీవ్రత తగ్గి ప్లేట్లు అదుపులోకి వస్తాయి. ఇంకా తగ్గకుంటే వైద్యుని వద్దకు తీసుకెళ్లాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. వైరల్ ఫీవర్ నుంచి దూరంగా ఉండాలంటే ఫ్రైడేను డ్రై డేగ పాటించాలి. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి మాత్రమే కాకుండా పగటిపూట కూడా దోమల మందులు వాడాలి. స్కూల్ పిల్లలకు దోమలు తిట్టకుండా పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి. కాచి వడగాచిన నీటిని తాగాలి. వైరల్ ఫీవర్ వస్తే విపరీతంగా మంచినీళ్లు తాగాలి. పందర శాంతి తీసుకోవాలి. దీనివల్ల ప్లేట్ లెట్లు పడుకోకుండా ఉంటుంది.

## డెంగీ లక్షణాలు..

డెంగ్యూతో ఉన్నట్టుండి తీవ్ర జ్వరం భరించలేని తలనొప్పి వస్తుంది. కళ్ళు తెరవడం కూడా కష్టంగా ఉంటుంది. చర్మంపై దద్దుర్లు అయినట్టు కనిపించడం కండరాలు, కీళ్ల నొప్పులు ఉంటాయి. అదిక దాహం రక్తపోటు పడుకోవడం ఉంటుంది.

## ముందుగా గుర్తిస్తే ప్రమాదమేమీ ఉండదు...

ఇక డెంగిని ముందుగా గుర్తిస్తే 80 శాతం వరకు ఎటువంటి ప్రమాదం లేకుండా వైద్యుల చికిత్స పొందవచ్చని డాక్టర్ అంటున్నారు. కానీ కొందరికి తీవ్రమైన రక్తస్రావం అవుతుంది. ముక్కు నుంచి కానీ, మలం ద్వారా కానీ, బ్రష్ చేసేటప్పుడు పళ్ళ మధ్య నుంచి రక్తస్రావం అవుతుంది. ఇలా అధికంగా రక్తస్రావం అవుతుంది. ఇలా అధికంగా రక్తస్రావం అయితేనే ప్రమాదకరమని చెప్తున్నారు. మహిళలకు పీరియడ్స్ సమయంలో సాధారణ రక్తస్రావం కంటే అధికంగా అయ్యే అవకాశం ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. దాన్ని వారు గుర్తించాలని సూచిస్తున్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రుల్లో డెంగీ దోపిడీ...

ఏంటా డెంగీ జనాలతో బాధపడే వారిని ప్రైవేట్ ఆస్పత్రులు దోపిడీ చేస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. డెంగీ విషయంలో సాధారణంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోతే 20 వేల వరకు సంఖ్య తగ్గిన నష్టం లేదని, అనారోగ్య సమస్యలు ఉ

# ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలు.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది గాని పరిపాలన విధానం మారలేదు అలాగే అధికారం మారింది గానీ అధికారుల తీరు మారలేదు మద్యంపై వచ్చే ఆదాయం మీద ఉన్న ధ్యాస విద్యార్థుల భవిష్యత్తుపై లేకపోవడం పాఠశాలను విచ్చలవిడిగా వారికి నచ్చినట్లు పుస్తకాలు అమ్ముకుంటూ పాఠశాలలు నడిపిస్తున్న పట్టించుకునే సంబంధిత నాయకులు అధికారులు లేకపోవడం శోచనీయమని "ఏబీవీపీ నగర కార్యదర్శి జలిగామ శివ" విమర్శించారు. ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు అయినా దేశ భవిష్యత్తు గాని నిర్మాణం చేసేటటువంటి విద్యారంగం మీద ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేకుండా పోయిందని విద్యాసంస్థలు మొదలై సుమారుగా 12/13 రోజులు కావస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ అనుమతులు లేకున్నా విద్యాసంస్థలను నిర్వహిస్తూన్నారు అలాగే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్నప్పటికీ ఈ యొక్క అధికారులు మొద్దు నిద్ర విడాడం లేదు.ఈరోజు బ్రాండ్ల పేరుతోటి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ ఆ సిలబస్ కాకుండా వేరే పుస్తకాలను కొంటె మీకు విద్యను ఎవరు చెప్తారు. అవి మా పాఠశాలలో చెల్లవు అంటూ బెదిరిస్తున్నారు యాజమాన్యాలు అలాగే విద్యాసంస్థలన్ని విద్యా కేంద్రాలుగా ఉండాల్సిన విషయం మరిచి ప్రభుత్వ పాలకుల ప్రోత్సాహంతో వ్యాపార కేంద్రంగా మారిపోయాయి అలాగే నూతనంగా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలకు పైగా కావస్తున్న ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగం గురించి మాట్లాడిన పాపాన పోలేదని ఈ యొక్క రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి కరువైపోయారనీ మద్యంపై వచ్చే ఆదాయం పై ఉన్న ధ్యాస విద్యార్థుల బంగారు భవిష్యత్తు విద్య గురించి ఆలోచించే నాథుడే కరువయ్యాలని విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులను కూడా విడదీసి మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం ప్రభుత్వ చేస్తున్న ఇట్టి దురాగతాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని ఇలాంటి వింత పోకడలు సభ్య సమాజంలో తగవని ఇప్పటికైనా తక్షణమే విద్యార్థులు అందరినీ ఒకే కోణంలో చూసి అందరికీ ఫీజు రియంబర్స్మెంట్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సరైన పద్ధతిలో నడిపే విధంగా స్పెషల్ కమిటీని వేసి ఉద్యామంలా నిర్వహించి ఇట్టి పరిస్థితులలో చక్కదిద్దాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందజేసి సమస్య పరిష్కరించే వరకు పోరాడుతామని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీలని అరికట్టాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాక సందర్భంగా నల్లమల అడవి ప్రాంతంలో పోలీసుల బందోబస్తు.







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి,(జూన్ 24): తెలంగాణ రాష్ట్రం ఏర్పడక తొలిసారిగా నాగర్కర్నూల్ జిల్లాకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శ్రీశైలం మల్లన్న దర్శించుకునేందుకు వెళుతున్న ఉపముఖ్యమంత్రి రాక సందర్భంగా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నల్లమల అడవి ప్రాంతంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మున్ననూర్ వనమాలిక ప్రభుత్వ అతిథి గృహం వద్ద ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శ్రీశైలం విద్యుత్ జల కేంద్రంలో అధికారులతో సమావేశం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు.డిప్యూటీ సీఎంకు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు, కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, డిఎఫ్ఓ రోహిత్ గోపిడి, అచ్చంపేట ఆర్డిఓ మాధవి, వివిధ శాఖల అధికారులు పుష్పగుచ్చంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# పదోన్నతుల మిగులు పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ కుమార్



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 24: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చాలా రోజుల తర్వాత విద్యాశాఖలో జరుగుతున్న బదిలీలు, పదోన్నతులలో ఉపాధ్యాయులు జాయిన్ కాకుండా మిగిలిన పోస్టులను తక్షణమే వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీ ఎఫ్) జిల్లా కార్యదర్శి కోడిపల్లి ప్రశాంత్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో కోరారు. కొంతమంది ఉపాధ్యాయులు రెండు మూడు సబ్జెక్టుల పదోన్నతులకు ఎంపిక అయ్యారని వారు కోరుకున్న సబ్జెక్టును మినహాయించి, ఎంపిక చేసుకోని మిగతా సబ్జెక్టులలో వారి పేర్లను తొలగించి తర్వాత ఉన్న ఉపాధ్యాయులతో ఈ షెడ్యూల్ లోనే పదోన్నతులు ఇచ్చి భర్తీ చేయాలని కోరారు. అట్లా కాకుండా ఎంపిక చేసిన ఉపాధ్యాయులు ఒక సబ్జెక్టులో జాయిన్ అయి మిగతా సబ్జెక్టుల్లో జాయిన్ కాకుండా ఉండడం వలన ఆయా పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దాదాపు పది సంవత్సరాల తర్వాత చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో ప్రమోషన్ వస్తుందన్న ఆశతో ఉన్న ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, తక్షణమే ఈ షెడ్యూల్లోనే భర్తీ కానీ పోస్టుల వివరాలు సేకరించి అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# రైతు రుణమాఫీ విషయంలో బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేసింది.

- ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణాలు మాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది.
- కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ ఆరోపణ.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: రైతంటే కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు రుణమాఫీ గత టిఆర్ఎస్ బి ఆర్ఎస్ పదేండ్ల పరిపాలనలో రైతు రుణమాఫీని వాయిదాల పద్ధతిలో చెల్లిస్తామని పూర్తిగా చెల్లించకుండా తెలంగాణ ప్రజలను రైతులను మోసం చేసింది వారు చెల్లించిన ఒకటి రెండు వాయిదాలు రైతులకు మిత్తిలకు సరిపోయింది. అసలు బాకీ రెండింతలు ఐ ప్రజలకు గుదిబండల తయారయింది అందుకే ప్రజలు రైతులు ఉద్యోగులు వారికి ఎంతో విశ్వాసం కలిగిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నారు 2004లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గారు సంపూర్ణ రుణమాఫీ చేసి రైతుల చేత శభాష్ కాంగ్రెస్ అని అనిపించుకున్నారు.అదే తరహాలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్నారు. రాబోయే ఆగస్టు 15 కల్లా తెలంగాణ రైతాంగం రుణమాఫీ రెండు లక్షల వరకు సంపూర్ణంగా మాఫీ చేయడం జరుగుతుంది జై కాంగ్రెస్ అబద్దాల హరీష్ రావు వెంటనే వెంటనే రాజీనామా చేయాలి. తక్షణమే రాజీనామా చేయాలి. రెండు లక్షల రుణమాఫీ ని ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వెంటనే రాజీనామా చేస్తానన్నావు నీకు ఎలాంటి గౌరవం ఉన్న విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయాలి తక్షణమే రాజీనామా చేయాలి.

మళ్లీ వచ్చే ఎలక్షన్లో బై ఎలక్షన్ లో కూడా నిలవడం మాట ఇచ్చావా ఆ మాట ప్రకారం నువ్వు అంత గట్టిగా అంతా పట్టుగా ఎందుకు అన్నావు మాకు కూడా తెలుసు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాల్లో డొల్లతనంఏడు లక్షలు కోట్ల అప్పులు కరెంటు కార్పొరేషన్. అప్పులు ఎన్నో లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయని



దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూములు చాగలు ఎన్నో అమ్మాయి వేయంగా కూడా ప్రభుత్వ ఖజానా ఖాళీ ఉన్న దృష్టిలో పెట్టుకొని రెండు లక్షల రైతు రుణ మాఫీని లాంటి పరిస్థితిలో ఒక ఆదరణ దృష్టిలో పెట్టుకొని కచ్చితంగా నువ్వు మాట్లాడడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి రామ్ చందర్ గౌడ్ తౌనిగండ్ల ఎం పి టి సి మల్లన్న గారి నాగులు మెదక్ జిల్లా కార్యదర్శి బైరం రామ్ కుమార్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ సిద్ధ రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలను సందర్శించిన నర్సింగరావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,24 : కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం సందర్శించారు. ఆసుపత్రి వైద్యులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించి, సమస్యలు. వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరం మేరకు అదనపు వైద్య సిబ్బంది నియామకానికి ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఆసుపత్రి పూర్తి స్థాయిలో కానందున కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆసుపత్రికి కావలసిన అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వెటర్నరీ కళాశాలను సందర్శించి, కళాశాలలో వైద్య సిబ్బంది, మౌలిక వసతులను కళాశాల డీన్ డాక్టర్ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరాలు ఉంటే తనను సంప్రదిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కరిస్తానని నర్సింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ సునీత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, ఉపాధ్యక్షులు నయీమ్, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, మ్యాకల నర్సయ్య, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, గుండోజి శ్రీనివాస్, సీనియర్ నాయకులు శీలం వేణుగోపాల్, ఆడేపు మధు, ఏలేటి మహిపాల్ రెడ్డి, గడ్డం వెంకటేష్, పోతుగంటి శంకర్ గౌడ్, ముత్యాల గంగాధర్, జక్కుల ప్రసాద్, రియాజ్, బురుగు రామస్వామి గౌడ్, తునికి సాయి, గణేష్, గంగాదరి రమేష్, గంగాదరి సతీష్, గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

- ప్రజావాణిలో అధికారులకు జిల్లా డాక్టర్.ఎస్పీ బాలస్వామి సూచన.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామి ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో శివంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన గోగుల కనకమ్మ మేము రోజు ఎల్లమ్మ బండ దగ్గర బండ పని చేసుకుని మా యొక్క పని సామాగ్రి అక్కడనే దాచిపెట్టడం జరిగిందని మరుసటి రోజు మేము ఎల్లమ్మ బండ దగ్గరకు వెళ్లి మా యొక్క సామాను దాచిపెట్టిన దగ్గర వెళ్లి చూడగా పని సామాగ్రి అక్కడ లేవు మా సామాగ్రి అక్కడ లేవని తిట్టుకుంటుండగా అక్కడ పక్కన ఉన్న కొందరు వ్యక్తులు నన్ను నోటికి ఇష్టం వచ్చినట్లు తిట్టినారని కావున వారిపై చట్టపరమైన చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని శివంపేట ఎస్.ఐ గారికి సూచనలు చేయటం జరిగింది. అలాగే చిలిపిచేడ్ మండలం చిట్కుల్ గ్రామానికి చెందిన మంగలి కిష్టయ్య నాకు చిట్కుల్ గ్రామ శివారులో సొంత పట్టా భూమి కలదని అట్టి సర్వేనెంబర్ 484/1 లో 19 గుంటలు, 529/ఆ లో 0.05, 530/ఇ1 లో 0.216 భూమి కలదని అయితే ఇట్టి విషయమై మా యొక్క తమ్ముడి భార్య మంగలి పద్మ మా ఇరువురి కుటుంబాల మధ్య ఒరాల సరిహద్దుల విషయంలో తగాదాలు నడుస్తున్నాయని ఇట్టి విషయంలో కోర్టులో కేసు కూడా నడుస్తున్నదని కోర్ట్ తీర్పు నేను శిరసా వహిస్తానని కానీ దౌర్జన్యంగా నా యొక్క భార్య పద్మ అల్లుడు, వారి తమ్ముడు వచ్చి తేదీ:11.06.2024 మంగలి శంకరయ్య డాకూర్ గ్రామం, మంగళి యాదగిరి, మంగలి గంగారం చౌటకూర్ గ్రామం, మంగలి వేణు అంగడిపేట వారు మమ్మలను దౌర్జన్యంగా గొడ్డలి మరియు కర్రలతో వచ్చి నా పొలంలో ఒరాలు దౌర్జన్యంగా వేయుచున్నారు ఇట్టి విషయమై నేను అక్కడికి వెళ్లి అడిగితే నాపై దాడి చేయడానికి ప్రయత్నించినారని పైన తెలిపిన వారి వల్ల నాకు ప్రాణ భయం ఉన్నదని కావున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని ఎస్.ఐ చిలిపిచేడ్ కి సూచనలు చేయటం జరిగింది.

# మత్తు పదార్థాలపై ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎందుకంటే యుక్త వయస్సు గల పిల్లలు ఈ దశలో విద్యార్థులు మత్తు పదార్థాల పానీయాలకు అడక్ట్ అయ్యే అవకాశం ఉంటుంది కనుక దానికి ఆడిక్ట్ కాకుండా విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగింది అదేవిధంగా కళాశాలలో ఉన్నటువంటి ప్రధమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను జిల్లా నోడల్ అధికారి అయినటువంటి సత్యనారాయణ చేతుల మీదుగా అందించడం జరిగింది. అదేవిధంగా ఇట్టి కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ అయినటువంటి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలను బాగా చదివి మంచి మార్కులు సంపాదించి కళాశాలకు మంచి పేరు తేవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## ప్రయాణికురాలి లగేజీ చోరీ.. రైల్వేకి రూ.లక్ష జరిమానా

రైల్వే ప్రయాణికురాలి లగేజీ చోరీకి సంబంధించి వినియోగదారుల కమిషన్ కీలక తీర్పు వెలువరించింది. సేవల్లో లోపాలు ఉన్నాయని రైల్వేకు రూ.లక్ష జరిమానా విధించింది. బాధితురాలికి మొత్తం రూ.1.08లక్షలు చెల్లించాలని ఆదేశించింది. ఢిల్లీకి చెందిన ఓ ప్రయాణికురాలు 2016 జనవరిలో మాల్వా ఎక్స్ ప్రెస్ లో ప్రయాణించారు. ఆ సమయంలో తన లగేజీ చోరీకి గురయ్యిందని..అందులో రూ. 80వేలు విలువైన వస్తువులు ఉన్నాయని వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసింది.






## నిబంధనలు ఉల్లంఘించిన, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు.మందమర్రి ఎస్ఐ రాజశేఖర్.



తెలంగాణ కెరటం.మందమర్రి టౌన్,జూన్ 24: రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మందమర్రి ఎస్ఐ ఎస్.రాజశేఖర్ మందమర్రి పోలీస్ స్టేషన్ లో పాఠశాలల బస్ డ్రైవర్లకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలను తీసుకెళ్లే వాహనాలకు తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్నెస్, ఇన్సూరెన్స్,పర్మిట్,డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫయర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్లు తప్పకుండా యూనిఫామ్ వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఎటువంటి అనుమతులు,పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని సూచించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సిద్ధం జనార్దన్ ఎన్నిక



తెలంగాణ కెరటం, జూన్ 24, మందమర్రి: మందమర్రి చిర్రకుంట గ్రామానికి చెందిన సిద్ధం జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ కి 25 సంవత్సరాలు కష్టపడి పని చేసినందుకు అధిష్టానం గుర్తించి మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన సందర్భంగా ఆయన మంచిర్యాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ప్రేమ్ సాగర్ రావు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పిసిసి సభ్యులు నూకల రమేష్ గారికి చెన్నూరు నియోజకవర్గం ప్రజ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ పదవి వచ్చినందుకు పదవికి న్యాయం చేసేలా అహర్నిశలు కష్టపడుతూ రైతుల పక్షాన రైతుల కోసం నిలబడతానని వారికి న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# బేగంపేట ఎయిర్పోర్టుకు బాంబ్ బెదిరింపులు

బేగంపేట ఎయిర్పోర్టులో బాంబు ఉందంటూ ఓ ఆగంతకుడు మెయిల్ చేశాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు బాంబ్ స్క్వాడ్‌తో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఇటీవల దేశంలోని పలు ఎయిర్పోర్టులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు బాంబ్ బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే.



## లైన్ ఇన్స్పెక్టర్ జీవరావు ఆధ్వర్యంలో దువ్వల రాము అనే వ్యక్తి కరెంట్ షాకుతో గాయాలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా క్రైమ్ న్యూస్ జూన్ 24: లైన్ ఇన్స్పెక్టర్ జీవరావు ఆధ్వర్యంలో దువ్వల రాము అనే వ్యక్తి కరెంట్ స్థంభంపై ఉ ండంగా జేఎల్ఎం రామకృష్ణ కరెంట్ బ్రేకర్ ఆన్ చేయడం వల్ల మరమ్మతులు చేస్తున్న దువ్వల రాము కు ఒక్కసారి ఆ కరెంట్ షాక్ తగలడం వల్ల స్తంభం పైనుంచి కింద పడటం తీవ్ర గాయపడ్డ రాముకి కామారెడ్డి పట్టణ మైత్రి హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేర్పించారు.

## బెజ్జంకి పోలీసుల ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 24 : సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ మేడం ఆదేశాల మేరకు, బెజ్జంకి మండల కేంద్రంలోని పలు దుకాణాలలో మరియు వివిధ ప్రాంతాల్లో నిషేధిత గుట్కా, గంజాయి, ఇతర మత్తు పదార్థాల నివారణకై ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్స్ ద్వారా బెజ్జంకి పోలీసులు మరియు డాగ్స్ స్క్వాడ్ బృందం ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది.

## ఉప ముఖ్యమంత్రి తో పాటు శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యేలు



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి, నారాయణరెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పరిణికా రెడ్డిలు సోమవారం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా సమేత శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. హైడ్రో పవర్ జనరేషన్ పై జెన్కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించేందుకు శ్రీశైలం వచ్చినా ఆయన ముందుగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు

## త్వరలో వనపర్తికి ఎడ్యుకేషనల్ హబ్



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: పెద్దమందడి మండల. టీజీ ఈ డబుల్ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి ?25 కోట్లు మంజూరు. రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాల నూతన భవణ నిర్మాణానికి 25 కోట్లు మంజూరు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గోపాల్పేట మండలం బుద్ధారం, పోలికేపహాడ్ గ్రామ శివారులో 70 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు

విద్యా పర్తిగా పేరున్న వనపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ముందు వరసలో నిలిపేందుకు ముఖ్యమంత్రి సుముఖంగా ఉ న్నారన్నారు వనపర్తి పట్టణంలోని అనూస్ జూనియర్ కాలేజీ అద్దె భవనాల్లో కొనసాగుతున్న పెద్దమందడి మండల టీజీ ఈ డబ్ల్యూ ఆర్ఎస్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అదేవిధంగా రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణాలకు 50 కోట్లకు గాను ముందస్తుగా 25 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు విద్యాపరంగా వనపర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ వైద్య కళాశాల,ఆసుపత్రి నీ తనిఖీ చేసిన జాతీయ వైద్య కమిషన్.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: స్థానిక మెదక్ పట్టణం లోని పిల్లకొట్యల్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల,ఆసుపత్రి నీ జాతీయ వైద్య కమిషన్ సభ్యులు పరిశీలించి,తనిఖి చేశారు. కళాశాల, ఆసుపత్రి నిబంధనలుపాటించలని, బోధన, నియమాలను పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని కమిషన్ సభ్యులు సూచించారు. కమిషన్ వైద్య అర్హతల గుర్తింపును,వైద్య పాఠశాలలకు అక్రిడిటేషన్,వైద్య అభ్యాసకులకు రిజిస్ట్రేషన్ వైద్య అభ్యాసాన్ని పర్యవేక్షణ , వైద్య మౌలిక సదుపాయాలను పరిశీలించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కోరారు.

కమిషన్ సభ్యులు డాక్టర్.దాస్, డాక్టర్ కుశ్నూర్ షేఖ్, డాక్టర్ .సుష్మా, కుషాల్, కటారియా,కలెక్టర్ రాహుల్ రాజ్, ప్రిన్సిపల్ డాక్టర్. రవీందర్ కుమార్, కృష్ణారెడ్డి , డాక్టర్ .చంద్రశేఖర్, ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులతో పంట దిగుబడి పెరుగుతుంది

**- జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్**






తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 24: కౌటాల: రైతులు సేంద్రీయ ఎరువులు వాడడం వలన పంట దిగుబడులు పెరుగు తాయని జిల్లా పంచాయతి అధికారి బిక్షపతి గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంట సిరి ( సేంద్రీయ ఎరువు) విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి రైతులు తప్పకుండా సేంద్రీయ ఎరువులను వాడాలని, వీటిని వాడడం వలన పంటలకు దిగుబడి పెరగడంతో పాటు మనకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని ఆయన తెలిపారు. పంటల దిగుబడి కోసం అధికంగా ఇతర కెమికల్ ఎరువులను వాడడం వలన భూమిలోని సారం తగ్గిపోయి అనేక రకాల అనర్థాలు కలిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మన పెద్దలు ఇదే విధంగా సేంద్రీయ ఎరువులు (పశువుల పేడ)ను వాడడం వలన ఆనాటి పెద్దలంతా ఇప్పటికి ఆరోగ్యంగా ఉన్నారన్నారు. కౌటాల మండలంలోని పంచాయతి సిబ్బంది అందరు చెత్తను వృధా చేయకుండా ఇలా సేంద్రీయ ఎరువును తయారు చేయడం అభినందనీయమన్నారు. దీనితో పంచాయతిలకు ఆదాయం పెరగడంతో పాటు రైతులకు తక్కువ ఖర్చుకు ఎరువులను అందించడం జరుగుతుందన్నారు. కౌటాల మండలంలో సోమవారం మొత్తం 20 పంచాయతిలలో 1780 కిలోల సేంద్రీయ ఎరువును విక్రయించడం ద్వారా 51900 రూపాయల నగదు వచ్చినట్లు ఎంపిడిఓ నస్రుల్ల ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, జడ్పీటిసి అనూష, వైస్ ఎంపీపీ అమ్మక్క, ఎంపిటిసిలు మోతిరాం, శిరీష, ఎంపిఓ మహేందర్ రెడ్డి, ఆయ గ్రామాల కార్యదర్శులు, పలువురు ప్రజా ప్రతినిధులున్నారు..

# పోడు పరిష్కారం...

**- రైతులకు అండగా నిలిచిన సిర్పూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ రావి శ్రీనివాస్**




తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 24: కాగజ్ నగర్ : గత కొన్ని ఏళ్లగా పోడు భూమి సమస్యతో సతమతం అవుతున్న సిర్పూర్( టి ) మండల ఇటుకలపాడు గ్రామం పోడు రైతులు గత మూడు రోజుల క్రితం హైదరాబాదులో సిర్పూర్ నియోజకవర్గం ఇన్చార్జి రావి శ్రీనివాస్ నివాసానికి చేరుకొని వారి గోడును వివరించగా వారిని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క వద్దకు తీసుకువెళ్లి వారి సమస్య తెలపగా సంబంధిత అధికారులకు వీరి సమస్యను తెలుపుతూ వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడంతో నేడు ప్రభుత్వం తరుపున వారధిగా సిర్పూర్ నియోజకవర్గం ఇన్చార్జి రావి శ్రీనివాస్ మరియు రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో భాగంగా ప్రభుత్వం, అధికారాలు ప్రతి కుటుంబానికి 4 ఎకరాల భూమిని ఇవ్వ డానికి నిర్ణయం తీసుకున్నారు. ఇ విషయంలో ఏళ్ల తరబడి కష్టపడుతున్న వారి కళ్ళలో ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కకి మరియు సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు మరణించిన రైతు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు.



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 24: నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన గాదేపల్లి రమేష్ సోమవారం కారు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రమాదవశాత్తు మృతి చెందిన గాదేపల్లి రమేష్ స్వ గృహానికి వెళ్లి మృతి చెందిన వ్యక్తి పార్టీవ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు.

## నూతనంగా ఏర్పటు చేసిన జమిందార్ కెఫ్ నీ ప్రారంభించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 24: రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి పరిగి పట్టణంలోని పల్లవి డిగ్రీ కళాశాల పక్కన ప్రో..శంకర్ నాయక్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జమిందార్ కేఫ్ నీ పరిగి మాజీలి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అనిల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కేఫ్ యాజమన్యం తెరాస పార్టీ సీనియర్ నాయకులకు మల్లేష్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం రైతన్నల ఎదురుచూపులు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 24 : వర్షాల కోసం మళ్లీ ఎదురు చూసే రోజులు వచ్చాయి. వానకాలం ప్రారంభమైనా.. నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చినా.. ఆకాశంలో మేఘాలు రోజూ దట్టంగా కమ్ముకుంటున్నా వాన జాడ మాత్రం కానరావడం లేదు. మృగశిర కార్తెకు ముందు మూడు, నాలుగు రోజుల పాటు అక్కడక్కడా చిరుజల్లులతో కురిసినా ఆ తర్వాత మళ్లీ కురవలేదు. అసలైన తొలకరి పలకరింపు కోసం అన్నదాతలు ఆశగా ఆకాశం వైపు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో విత్తనాలు వేయాలా..? వద్దా..? అసలు వర్షాలు కురుస్తాయా..? కురవవా..? అనే ఆందోళన రైతుల్లో నెలకొన్నది. మృగశిర కార్తె తర్వాత వ్యవసాయ పనులను మొదలు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్తె నుంచి తొలకరి వర్షాలు సమృద్ధిగా కురిసేవి. కానీ, ఈ కార్తెకు ముందు బెజ్జంకి మండల వాప్తంగా చిరు జల్లులు పడగా, పత్తి రైతులు సాగుకు సిద్దమయ్యారు. ఆ తర్వాత ముఖం చాటేశాయి. వారం రోజులుగా రోజూ మేఘాలు కమ్ముకొస్తున్నాయి. ఉరుములు, మెరుపులు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తు న్నాయి. అయితే, అంతలోనే గాలులు వీస్తుండడంతో మేఘాలు తేలిపోతున్నాయి. రోజూ ఇదే పరిస్థితి ఉంటున్నది. వర్షాలు కురుస్తాయని ఆకాశం వైపు ఎదురు చూడడం, అంతలో నే మేఘాలు మాయమవు తుండడంతో రైతులు వర్షం కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు.

## దమ్మాయిగూడలో ప్రజావాణి..

కీసర / దమ్మాయిగూడ, జూన్ 24 (తెలంగాణ కెరటం): దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ రాజ మల్లయ్య ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. దమ్మాయిగూడ పురపాలక పరిధిలోని వివిధ కాలనీలలో ఉన్న సమస్యలపై 4 దరఖాస్తులను స్వీకరించినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజ మల్లయ్య, మేనేజర్ వెంకటేశం, దమ్మాయిగూడ మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వెక్టార్ వ్యాధుల నివారణ - దోమల నియంత్రణ.

**- అభిషేక్ అగత్స్య, అడిషనల్ కలెక్టర్ అధ్యక్షతన..**



మేడ్చల్ మల్కాజిగిరి (కలెక్టరేట్) జూన్ 24 (తెలంగాణ కెరటం): జిల్లా సమీకృత భవనంలో నేడు వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకు అమలు చేస్తున్న నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. శుక్రవారం డ్రై యాక్టివిటీ, వారం వారీ డ్రైడే కార్యక్రమాల గురించి ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ సంధ్యారాణి స-వివరంగా వివరించారు. ప్రతి శుక్రవారం తప్పకుండా ఇంటింటికి వెళ్లి జ్వర సంబంధమైన కేసులను ముందుగానే గుర్తించడం, స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యకలాపాలు మరింత వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి సానుకూల కేసులు గుర్తించిన ప్రాంతాల్లో తక్షణమే స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయాలనీ ఆదేశించారు. ప్రత్యేక దృష్టి చెరువులపై ఉంచాలని అన్నారు. దోమల లార్వాల నివారణకు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, బయో-ఫ్రెండ్లీ నివారణ చర్యలను పాటించాలని, పారిశుద్ధ్య ప్రయత్నాలను మెరుగు పరచాలని మున్సిపల్ కమీషనర్ లకు సూచించారు. మలేరియా నిరోధక మాసం, డెంగ్యూ నిరోధక మాసాలను పాటించి అవగాహన పెంచడానికి, నివారణ వ్యూహాలను ప్రోత్సహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెండు విభాగాలకు చెందిన డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులు, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐసిడిఎస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఫిషరీస్, డిప్యూటీ డైరెక్టర్ (ఎస్సీ, బీసీ సంక్షేమం), ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఏ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడిన ఎమ్మెల్యేల పై ఆగ్రహం



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 24 : ఇటీవల బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన బాన్సువాడ, జగిత్యాల నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్ లు పార్టీని మారడాన్ని వ్యతిరేకిస్తూ, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బిగుల్ల మోహన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దిష్టి బొమ్మలు దగ్ధం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉన్నత పదవులు అనుభవించి, పార్టీ టికెట్ పై ఎమ్మెల్యేలు గా గెలిచి, పార్టీని వీడడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎలుక దేవయ్య, దీటి బాలనర్సు, లింగాల బాబు, కొర్వి తిరుపతి, బిగుల్ల దుర్గ సుదర్శన్, కనగండ్ల శంకర్, మామిండ్ల తిరుపతి, కనకగండ్ల శ్రీను, లింగాల మధు, మంకాళి బాబు, బాబుమియా, ఉత్కం నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## అభయ హస్తం పథకాన్ని అమలు చేయాలి

**- దళితుల పై దాడులను అరికట్టాలి**
**- డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్**




దుబ్బాక:జూన్24,(తెలంగాణ కెరటం): అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేసి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ డిమాండ్ చేశారు.దళితుల సమగ్ర అభివృద్ధి,రక్షణపై అసెంబ్లీ లో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ళలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంద్ పథకం స్థానంలో అంబేత్కర్ అభయ హస్తం పథకాన్ని 12 లక్షలకు పెంచి అమలు చేస్తామన్న హామీ హామీ లాగానే మిగిలిపోయిందన్నారు. ఈ పథకానికి వెంటనే మార్గదర్శకాలను రూపొందించి వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతం పెంచుతామని ఎస్సీ, ఎస్టీ, ల ప్రత్యేక కమిషన్ లను ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని ఎస్సీ,ఎస్టీ లపై పెరుగుతున్న హత్యాచారలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మత్తడి నీళ్లలో కారుతో పాటు పడి మృతి చెందిన రైతు





తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి 24: నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలోని పడిగల్ గ్రామానికి చెందిన గాయిదాపల్లి రమేష్ 55 ,సంవత్సరాలు అనే రైతు కారుతోపాటు మత్తడిలో పడి మృతి చెందారు. స్థానికుల కథల మేరకు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. పడిగల్ గ్రామానికి చెందిన గాయిద రమేష్ అనే రైతు బి. నంబర్, టీ.ఎస్ .16, ఈ. షిఫ్ట్ డిజైర్ కారులో పడిగల్ నుండి పోచంపల్లి శివారులో గల తన పొలం పంట వద్దకు వచ్చి కట్టపై కారును నిలిపారు. పంట సాగు చేసేందుకై, పంట సాగునీటికై దగ్గరలో ఉన్న బండ రాయి వాగు మత్తడిలో కరెంటు మోటార్ను దించారు. అనంతరం కారులో తిరిగి వచ్చేందుకు కారును రివర్స్ చేస్తుండగా అదుపుతప్పి బండ రాయి వాగు మత్తడిలో నీళ్లల్లో పడి కారు మునిగిపోయింది. అక్కడ ఉన్న కొందరు స్థానిక రైతులు ఇది గమనించి వెంటనే 100 డయల్ కు పోలీసులకు ఫోన్ చేశారు.

వెంటనే వేల్పూర్ పోలీస్ శాఖ సిబ్బంది, ఫైర్ స్టేషన్ వాహనంతో పాటు సంఘటన స్థలికి పోలీస్, ఫైర్ శాఖ అధికారులుచేరుకున్నారు. పోలీస్, ఫైర్ శాఖ అధికారులతో పాటు చేపలు పట్టే వ్యక్తులను అశోక్, ఠాకూర్, కిషన్ లను సైతం పిలిపించి కారును బయటకు వెలికి తీశారు. కారులో అధికారులు చూడగా గాయిదా రమేష్ అనే వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. ఈ విషయం గమనించిన వేల్పూర్ పోలీసులు మృతి చెందిన వ్యక్తి భార్య యమునా ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## బుగ్గారం లో ఘనంగా సి ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**- రైతన్న కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సహసం**



సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లా చిత్రపతాలకు పాల అభిషేకం చేయడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు రైతుల పక్షాణా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

తెలంగాణ కెరటం జూన్ 24 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది: రాష్ట్రం లోని ప్రతి రైతుకు పంటరుణం రెండు లక్షలు మాపి కానున్న నేపద్యంలో జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఆధ్వర్యంలో ని మండల కాంగ్రెష్ పార్టి నాయకులు కార్యకర్తలు రైతుల లా అద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ దర్మపురి ఎం ఎల్ ఏ అడ్లూరి లక్ష్మన్ కుమార్ లా చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహించారు అనంతరం సుబాష్ మాట్లాడుతు... 31 వేలు కోట్ల తో ఏకకాలంలో ప్రతి రైతుకు 2.00.000/- రూపాయలు రుణమాఫీ చేసిన

ఈ కార్యక్రమం లో మండల కాగ్రేష్ పార్టి ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్,మాజీ సర్పంచ్ లు మసర్తి రాజిరెడ్డి, బత్తుల తిరుపతి,సంతోష్ రావు, సత్యనారాయణ రావు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు జంగ శ్రీనివాస్, తాడేపు లింగన్న, అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి సిగిరి అంజిత్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు కస్తూరి మల్లేష్,కుంట మహేష్, గజ్జెల విజయ్, నంది తిరుపతి, సుధీర్ సింగ్, సమీద్, మహేష్, నక్క శంకర్,మసర్తి నర్సయ్య,పరుమల శ్రీనివాస్, ఇల్లందుల స్వామి, భారతపు రమేష్,హైమద్, గోడిసేల నారాయణ,ఎర్రం దుబ్బన్న,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మున్సిపల్ కమిషనర్ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,24 : జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ ల జన్మదిన సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీనియర్ జర్నలిస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, 03,వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, 06,వ వార్డు కౌన్సిలర్ బద్ది సుజాత మురళిలు శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలను తినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి మ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సార్ మంత్రి వర్గంలో స్థానం కల్పించండి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 24: వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి దయచేసి ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం అలుపెరగకుండా జెండాను మోస్తూ అధికారంలో లేకున్నప్పటికీ వికారాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీని క్రియాశీలకంగా ముందుకు నడిపి కార్యకర్తలకు భరోసానిస్తూ ఎల్లప్పుడూ పేద ప్రజల గుండెల్లో గుర్తింపు సాధించుకున్నారు రామ్మోహన్ రెడ్డి గారు ఎందరో నాయకులు రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అధికారం కోసం అవసరాన్ని బట్టి మారుతుంటారు అధికారం కోసం దేనికైనా వెనకాడరు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ప్రజలే తన సర్వసరంగా భావించి తెలంగాణ ఉద్యమంలో కూడా తన పాత్రను క్రియాశీలకంగా చూపిస్తూ పోరాడి జిల్లా ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో పోరాటాలు దీక్షలు ప్రాణ త్యాగాలను లెక్కచేయకుండా నిలబడినటువంటి వ్యక్తి రామ్మోహన్ రెడ్డి ఇలాంటి వృత్తికి అరుదైన గౌరవం ఇవ్వాలి ఖచ్చితంగా క్యాబినెట్ లోకి తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను దయచేసి నిజంగా కష్టపడ్డ వాళ్ళని గుర్తిస్తున్నామని నిరూపించండి మీపై ఎంతో నమ్మకం ఉంది మాకు రామ్మోహన్ రెడ్డి లాంటి వారికి మంత్రి పదవి దక్కితే జిల్లా కూడా ఇంకా అభివృద్ధిలో ముందంజలో ఉంటుంది కాంగ్రెస్ పార్టీని కూడా ఇంకా బలంగా తీర్చిదిద్దుతారు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలను వెనక ఉండి భరోసా ఇచ్చి మరి గెలిపించాడు కాబట్టి రామ్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నాము ఇలా అడగడం కరెక్టు తప్పు తెలియదు కానీ ఇది మా ఆవేదన మాత్రమే మీ దృష్టికి రావాలని వేడుకుంటున్నాం మిమ్మల్ని అభిమానించే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడిని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్.

## ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు పలు హాస్టల్లు తనిఖీలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 24): నాగర్ కర్నూల్ జిల్లాలో సోమవారం పలు ప్రాంతాలలో ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఎస్సీ బీసీ ఆదర్శ రెసిడెన్సి హాస్టల్లో తనిఖీలు చేపట్టారు.కేసిలి తాండ గ్రామపంచాయతీ పరిధిలో పాల కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారికి సూచించారు.

## ఘట్ కేసర్ లో మిస్సింగ్ కేసు విషాదాంతం..

**- దారుణ హత్యకు గురైన మాజీ ఎంపీటీసీ గద్దం మహేష్**










(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జూన్ 24 : ఈనెల 17న ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి దారుణ హత్యకు గురై, నగర శివారులోని డంపింగ్ యార్డ్ లో శవమై తేలిన ఘటన ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మల్కాజ్గిరి ఏసీపి చక్రపాణి తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా : ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘట్ కేసర్ మున్సిపల్ అంబేద్కర్ నగర్ కు చెందిన మాజీ ఎంపీటీసీ గద్దం మహేష్ సన్నాఫ్ నరసింహ (42 సంవత్సరాలు) అనే వ్యక్తి ఈనెల 17వ తేదీ నుండి కనబడటం లేదని 20వ తేదీన ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్లో తన సోదరుడు గద్దం విట్టల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని అన్నారు.

కేసు దర్యాప్తులో భాగంగా ఇద్దరు అనుమానిత వ్యక్తుల్ని అదుపులోకి తీసుకొని విచారించగా గద్దం మహేష్ అనే వ్యక్తిని తామే చంపమని నిందితులు చిన్న, ప్రవీణ్, ఒప్పుకున్నారు. ఒక ఫ్లాట్ కొనుగోలుకు సంబంధించిన లావాదేవిల విషయంలో గద్దం మహేష్ అనే వ్యక్తిని మరో నలుగురి సహాయంతో మృతుడి ఆఫీస్ రూమ్ లోనే బంధించి కర్రలతో తలపై బలంగా కొట్టి హత్య చేసి ఆపై ఆ శవాన్ని ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ డంపింగ్ యార్డ్ లో పూడ్చి పెట్టామని నిందితులు దర్యాప్తులో ఒప్పుకున్నారని తెలిపారు.
నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు కొండాపూర్ లోని డంపింగ్ యార్డ్ లో శవాన్ని పూడ్చి పెట్టిన చోట పోలీసులు మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో జెసిపి సహాయంతో డెడ్ బాడీని బయటకు తీసి డంపింగ్ యార్డ్ లోనే గాంధీ వైద్యాధికారుల చేత పోస్టుమార్టం నిర్వహించి అనంతరం బాడీని వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. నిందితులు చిన్న, ప్రవీణ్ లతో పాటు మరో నలుగురు అనుమానితుల్ని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఇంకా ఈ కేసుకు సంబంధించిన పూర్తి దర్యాప్తు జరుగుతోందని త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని మల్కాజ్గిరి ఏసీపి చక్రపాణి తెలిపారు.

## చెరువులో మట్టి పోసి, పూడ్చిన ఐదుగురిపై కేసు నమోదు



దుబ్బాక:జూన్24,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడ్- కమ్మర్ పల్లి గ్రామాల మధ్య ఉన్న పెద్ద చెరువుకు సంబంధించి ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్న భూమిలో అక్రమంగా మట్టి పోసిన ఐదుగురు వ్యక్తులపై సోమవారం కేసు నమోదు చేసినట్లు దుబ్బాక ఎస్సై వి. గంగరాజు తెలిపారు. మండలంలోని కమ్మరపల్లి గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, దేవయ్య అనే ఐదుగురు వ్యక్తులు పెద్ద చీకోడ్- కమ్మరపల్లి పరిధిలో ఉన్న పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ కు సంబంధించిన ఏక్ ఫసల్ భూమిలో వర్షాకాలంలో వ్యవసాయం చేసేందుకు గాను అక్రమంగా రాత్రిపూట మట్టిని తీసుకొచ్చి, చెరువులో కొంత భాగాన్ని పూడ్చివేశారు. ఈ విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ అధికారులు చెరువు వద్దకు వెళ్లి, అక్రమంగా పోసిన మట్టిని తొలగించాలని కోరుతూ వారికి నాలుగు రోజుల గడువు ఇచ్చారు. అయినప్పటికీ వారు చెరువులో పోసిన మట్టిని తొలగించకపోవడంతో, దుబ్బాక నీటిపారుదల శాఖ ఏఈ జునైద్ అలీ ఇచ్చిన మేరకు ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 24): నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలోని దాసుపల్లి గ్రామానికి వెళ్లే దారిలో అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని శవం సోమవారం లభ్యమైంది. గ్రామస్తుల నుంచి సమాచారం అందుకున్న ఎస్సై నరేష్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా హై టెన్షన్ పవర్ లైన్ పక్కన వాగు దగ్గర నెమలి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభిమానులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి24: రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా బషీరాబాద్, యాలాల్, తాండూరు, పెద్దేముల్, కోట్ పల్లి మండల కేంద్రాల్లో మరియు తాండూరు మున్సిపల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు..

## సింధు గార్ల్స్ జూనియర్ కాలేజ్ స్టేట్ టప్పర్ (2023-2024) ఫస్టియర్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్24): ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్ పరీక్షలో రాష్ట్ర ర్యాంకర్లుగా నిలిచిన సింధు బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు
1.ఆఫ్సిన్ ఫాతిమా బైపీసీ/ఇంగ్లీష్ మీడియం 438/440 (2)సఫురా మెహర్ సి.ఈ.సి/ఇంగ్లీష్ మీడియం 493/500 వీరిద్దరూ రాష్ట్ర టప్పర్లుగా నిలిచారని సిందు గల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సంగీత మేడం తెలిపారులిబి

## చీరాల, వేటపాలెం బీచ్‌లు మూసివేత

ఆంధ్రప్రదేశ్ లోని చీరాల, వేటపాలెం మండల్లాలోని బీచ్‌లను పోలీసులు మూసి వేశారు. సముద్రాన్నికి వెళ్ళే మార్గాలలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. గత పదిరోజులలో రామాపురం, వాడరేవు తీరాల్లో 9 మంది యువకులు మృతి చెందారు. వరుస మరణాల నేపథ్యంలో పర్యాటకులు వచ్చేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలని డిప్యూటీ సీఎంకు ఎన్ఎస్యుఐ వినతి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 24): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కుటుంబ సోమవారం శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శించుకునేందుకు వెళుతున్న సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు లో గల లింగమయ్య స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నేతలు ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని నల్లమల ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ కుటుంబానికి విధేయుడు, గత 35. సల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అహర్నిశలు శ్రమించరు అని త్వరలో జరిగే కేబినెట్ లో. వంశీ కృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలి అని అన్నారు. ఉప ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్, రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్, ఎన్ ఎస్ యు ఐ జిల్ల అధ్యక్షులు రామవత్ సంతోష్, యూత్ కాంగ్రెస్ జిల్ల ప్రధాన కార్యదర్శి దాశరథి పవన్, హనుమంతు నాయక్, జబ్బు వెంకట్, నరసింహ, దేవేందర్, శివ, శేఖర్ గౌడ్, వెంకటేష్, రంజిత్, మధు, సాయి రాథోడ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ.

**– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్లో ఆమోదం.**



తెలంగాణ కెరటం, కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24: కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మద్దికుంట దయానంద్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రము లో రైతులకు ఏక కాలం లో రుణ మాపి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షణ సచివాలయం లో కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల రామారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ఉపఅధ్యక్షులు మద్దికుంట దయానంద్ ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా దయానంద్ మాట్లాతు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం.ప్రజల ప్రభుత్వం. రైతు ల కళ్ల లో ఆనందం చూడడమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వేయం అని. అందుకే ఇచ్చిన మాట ప్రకారం. రైతు లకు ఏక కాలం లో 2లక్షల రైతు రుణమాపీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని ఇది తెలంగాణ రైతు ల కు శుభపరిణామం అని తెలిపారు.అప్పుడు 2004లోకాంగ్రెస్ ప్రభుత్వం లో ఏక కాలం లో రుణ మాపి జరిగింది మళ్ళీ ఇప్పుడు 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం లో రుణ మాపి జరుగుతుంది అప్పుడు అయినా ఇప్పుడు అయినా రైతు రాజ్యం కాంగ్రెస్ తో నే సాధ్యం అని అన్నారు.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ గ్రామ కమిటీని ప్రఖండ అధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో బజరంగ్ దళ్ గ్రామ కమిటీని ప్రఖండ అద్యక్షులు తాటిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సంయోజక్ (అధ్యక్షుని) గా బక్కయ్య గారి రమణ సాహసంయోజకులుగా సందీప్, వంశీ విద్యార్థి ప్రముఖ్ శివ సాయి సహప్రముఖులుగా చంద్రశేఖర్, దినేష్ గోరక్ష ప్రముఖ్ శ్రీనివాస్, నవీన్, మహేష్ సప్తాహిక్ ప్రముఖ్ సందీప్, సంపత్, సాయి చరణ్ సేవ ప్రముఖ్ పురుషోత్తములను ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రకండ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం కోసం, హిందూ ధర్మం కోసం యువకులు ముందుకు వచ్చి పనిచేయాలని, దేశంలోపల వీధర్మియుల యొక్క శక్తులను అరికట్టడంలో ముందుండాలని, ధర్మం వీడినటువంటి సోదరులను తిరిగి మన ధర్మం లోకి తీసుకురావాలని కోరారు. గోవులని కాపాడాలని, గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని తగు విషయాలను గ్రామ కమిటీకి తెలియజేయడం జరిగింది. గ్రామ సంయోజక ఎన్నికైన రమణ మాట్లాడుతూ కలిసికట్టుగా ఉండి హిందూ ధర్మాన్ని రక్షిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టి మల్లేశం విభాగ్ సంఘటన కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు అవకాశం.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: సోమవారం కలెక్టర్ ఛాంబర్ లోనీ సమావేశ మందిరంలో హాకింపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు 28వ తేదీన జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ అవుట్డోర్ స్టేడియంలో జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లోనీ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 28వ తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఎంపికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా క్రీడల అధికారినీ ఆదేశించారు. ఇతర వివరాలకు 9347344440, 9493594388 నంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు, శ్రీనివాస్, మాధవరెడ్డి, దేవేందర్ రెడ్డి, లుతదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ ఎయిర్పోర్టుకు బాంబు బెదిరింపు




దేశ వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఢిల్లీ, కర్ణాటక, గుజరాత్, బీహార్, ఇలా పలు రాష్ట్రాలకు ఇమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా సోమవారం అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది.

రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది ఆవరణలో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించి అనుమానాస్పదంగా ఏ వస్తువు కనిపించలేదని తేల్చారు.

## రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24: హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ..

**– అర్జీలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి.**

**– మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి.**



మేడ్చల్ మల్కాజిగిరి, జూన్ 24 (తెలంగాణ కెరటం): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ తో కలసి ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్వీకరించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 121 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు

## బొమ్మనపల్లిలో రెండు ట్రాన్స్ ఫార్మర్లు ధ్వంసం కాపర్ వైరు చోరీ



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 24: గుర్తు తెలియని వ్యక్తులు రెండు ట్రాన్స్ ఫార్మర్లు ధ్వంసం చేసి అందులో ఉన్న కాపర్ వైర్లను చోరీ చేసిన సంఘటన చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కత్తుల పెద్ద గొల్ల చంద్రయ్య, దరిపల్లి వీరస్వామి అనే రైతుల వ్యవసాయ బావుల వద్ద ఉన్న రెండు ట్రాన్స్ఫార్మర్లను ఆదివారం రాత్రి సమయంలో ధ్వంసం చేసినట్లు రైతులు తెలిపారు. అందులో ఉన్న కాపర్ వైర్ ను దొంగలించారు. ఖరీఫ్ వానాకాలం నారుమడి దున్నే సమయంలో ఇలా ట్రాన్స్ఫార్మర్ పగలగొడితే ఏ విధంగా తాము నాట్లు వేసుకోవాలని రైతులు వాపోయారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీస్ శాఖ వారు కట్టుదిద్దమైన చర్యలు చేపట్టాలన్నారు.

## మెగా హెల్త్ క్యాంపుకు స్పందన

**– హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కలదు : డా కార్తీక్**



తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 24: కౌటాల మండలంలోని మెడిక్యూర్ హాస్పిటల్లో సోమవారం విఠల్ మేడ్యూర్ ఉచిత మెగాహెల్త్ క్యాంపు నిర్వహించగా దాదాపు 200 మందికి పైన ఉచితంగా బిపి,షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశామని డా: కార్తీక్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని మునుముందు కూడా మండలంలోని గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు తన తండ్రి విఠల్ లాగ నాన్యమైన వైద్యం అందిస్తానని తెలిపారు. దీనికి ప్రజలు స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## మెదక్ పట్టణంలో ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవలు అదుపులోకి వచ్చాయి.

**– గొడవలకు కారణమైన అందర్నీ అరెస్టు చేసి రిమాండ్ తరలించాం.**

**– జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామి.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్.బాలస్వామి మాట్లాడుతూ మెదక్ పట్టణంలో ఇరు వర్గాల్లో జరిగిన గొడవలు అదుపులోకి వచ్చాయని గొడవలకు కారణమైన అందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలిస్తామని ఎవరిని విడిచిపెట్టేది లేదని అన్నారు. రెండు వర్గాల మధ్య జరిగిన గొడవలలో ఒక వ్యక్తి కత్తి పోట్లకు గురయ్యారని అల్లర్లలో ఒక వర్గానికి చెందిన వ్యక్తిని కత్తితో గాయపరచిన మెదక్ పట్టణానికి చెందిన మహ్మద్ అబ్దుల్ అతీఖ్ తండ్రి ముహమ్మద్ అబ్దుల్ ఖాదర్, వయస్సు: 38 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: వ్యాపారం, నివాసం: మిలిటరీ కాలనీ, మెదక్ టౌన్ ను గుర్తించినామాని అట్టి వ్యక్తులను పట్టుకుని తేదీ:23.06.2024 నాడు రిమాండ్ కి తరలించినామాని గొడవలకు సంబంధించిన అన్ని వీడియోలు ఉన్నాయని, వాటి ఆధారంగా నిందితులను గుర్తించామని చెప్పారు. ఇట్టి గొడవలపై సమగ్ర విచారణ జరుగుతున్నదని గొడవలకు కారణమైన ఎవరిని విడిచిపెట్టేది లేదని ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఏమైనా అనుమానాలు ఉంటే సంబందిత అధికారులను సంప్రదించాలని అన్నారు.

## బీసీలను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతాం దోమ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవర్ధన్ ముదిరాజ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 24: దోమ మండల్ రిజర్వేషన్లు పెంచాలని అఖిలపక్షా సంఘాల డిమాండ్ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికల నిర్వహించాలి బీసీ బిడ్డల డిమాండ్ దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టిన జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అనేక సందర్భంగా హామీ ఇచ్చినప్పటికీ తెలంగాణ లో కాంగ్రెస్ పాలకుల ముందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలుపుతున్నారు బీసీ సంఘాల నేతల అపేక్షించారు ఎన్నికల కోడ్ ముయంగా నే స్వతంత్ర కమిషనర్ ఏర్పాటు చేసి సమగ్రతను చేస్తామని చెప్పి ప్రభుత్వం ఇప్పుడు మౌనంగా ఉండటంలో కారణాలు ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు సమగ్ర కులగననకు ఏర్పాటు స్థానిక సంస్థలు బిసి రిజర్వేషన్లు పెంపు అనే అంశంపై మీద మదన సదస్సు జరిగింది బీసీ సంక్షేమ సంఘం దోమ మండల్ అధ్యక్షుడు గోవర్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చినం అందుకే తెలంగాణ లో బీసీలు కాంగ్రెస్ అండగా నిలబడుతున్నారు వెంటనే తరహాలుగా సమగ్ర కులగన చేపట్టాలని బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్వహించాలని డిమాండ్ చేశారు లేని పక్షాల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామన్నారు అంతకుముందు బీసీలకు జరుగుతున్న అన్యాయాలు రిజర్వేషన్ల వర్గీకరణ లో మేమెంతో మాకు అంత రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాం.

## నిబంధనలు ఉల్లంఘించిన, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు



తెలంగాణ కెరటం, జూన్ 24, మందమర్రి: రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. ఆదేశాల మేరకు మందమర్రి ఎస్ఐ ఎస్.రాజశేఖర్ సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ లో డ్రైవర్స్ కు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ కు తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫయర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్ వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని సూచించారు.

## కబ్జా అవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడండి

**– ప్రజావాణిలో కోరిన కాలనీ వాసి**


6/24/24, 1:41 PM

my div

**Prajavani Acknowledgement Receipt**

Name:B. Ramesh
Mobile No. : 95509161524
Address:Nagunur,Nagunur,Nagunur
Village:NAGUNUR
Mandal:SARANGAPUR
Grievance Subject:Legal Redress

Your Grievance is Registered vide Registration no.**JG061/E/2024/00043 On**24-06-2024Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to **Revenue Divisional Officer Jagtial**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,24 : సారంగాపూర్ మండలంలోని నాగునూర్ గ్రామంలో ఎస్సి కాలనీలోని ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలని ఆ కాలనీ వాసి బిట్ల రమేష్ జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం జగిత్యాల కలెక్టరేట్ లోని ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మీడియా ప్రకటన విడుదల చేశారు. 1983- 84 మధ్య కాలంలో అప్పటి ప్రభుత్వం నాగునూర్ గ్రామంలోని నిరుపేద ఎస్సిల కోసం సర్వే నెంబర్ 158 లో ఇండ్లు నిర్మించి ఇచ్చి, భవిష్యత్ అవసరాల కోసం కొంత స్థలాన్ని ప్రభుత్వం వదిలిపెట్టిందన్నారు. గత ఏడాది మే నెలలో కొందరు ఇదే కాలనీ వాసులు మిగిలివున్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని పేర్కొన్నారు.

ఇదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని, ఇదే విషయంపై మార్చి 06,న సారంగాపూర్ తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అలాగే మే 22,న జగిత్యాల ఆర్డీవోకు కూడా ఫిర్యాదు చేశానని రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి కాపాడాలని కలెక్టర్ ను ఆ కాలనీ వాసి బిట్ల రమేష్ కోరారు.

# ప్రజావాణి లో వివిధ మండలాల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24: ఆయా మండల అధికారులు, డివిజనల్ అధికారుల నుండి దృశ్య మాధ్యమం ద్వారా తక్షణ పరిష్కారాన్ని మార్గం సుగమం చేస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్ కు నేరుగా వినతులు అందిస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో కలెక్టరేట్ కిటకిట లాడింది. మొదటిసారిగా ఫిర్యాదును ఆన్ లైన్ లో నమోదు చేసుకుని నెంబరు ఇచ్చిన మీదటే ఫిర్యాదీదారులు తమ వినతులను కలెక్టర్ కు అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ 105 వినతులను స్వీకరించారు. ప్రధానంగా విద్య,వైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, ఆపద్బాంధు , మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి. అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినతులను దృశ్య మాధ్యమం ద్వారా స ఫిర్యాదీదారుని సమస్యను వివరిస్తూ పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకసారి సమస్య పరిష్కార నిమిత్తం వచ్చిన ఫిర్యాదీదారుడు తిరిగి మరల రాకూడని విధంగా పరిష్కారము లేదా సహేతుక కారణం తెలపాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణిలో ఇప్పటి వరకు 4,300 వినతులు పెండింగులో ఉన్నాయని, అందులో కొన్ని ఓపరిష్కరించినా ఆన్ లైన్ లో అప్డేట్ చేయకపోవడం వల్ల పెండింగ్ కనిపిస్తున్నాయని అన్నారు. అందరు అధికారులకు లాగిన్,పాస్వర్డ్ లు అందించామని, ప్రజావాణి తో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరింపదగినవి వెంటనే పరిశీలించాలని, లేని వాటికి తగు ప్రత్యామ్నాయ మార్గం ఫిర్యాదీదారునికి తెలపాలన్నారు. ఫిర్యాదులపై నేటి నుండి ప్రత్యేక దృష్టిపెట్టి మండల స్థాయి తహసీల్దార్లు రోజు 25 నుండి 30, ఆర్డీఓ లు రోజు వంద



చొప్పున ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ నీటి కుళాయిల సర్వే సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఉదయం ఆర్డీఓ లు, తహసీల్దార్లతో ప్రజావాణి అర్థవంతంగా నిర్వహించుటపై కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.రెవెన్యూ శాఖకు 68, ఉపాధి కల్పన శాఖకు 2, డీఆర్డీఓ 6, మున్సిపల్ 2, ఎడి సర్వే 2, బి.సి.వెల్ఫేర్ 2, విద్యుత్తు 10 అగ్రికల్చర్ 2, ఎడ్యుకేషన్ 3, ఫారెస్ట్ 2, సివిల్ సప్లై 3, డి.ఎం. సివిల్ సప్లై 1, డి.ఎం.హెచ్. ఓ., 1, డి.పి. ఓ. 1 ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 105 వచ్చాయి.

# మధ్యాహ్న భోజనం కార్మికులకు కనీస వేతనం రూ 25.వేలు చెల్లించాలి.

**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మల్లేష్.**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 24): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న కార్మికులకు కనీస వేతనం 25000 ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ మల్లేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ మల్లేష్ మాట్లాడుతూ.గత 23 సంవత్సరాలుగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కార్మికులు వండి పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మధ్యాహ్న భోజన కార్మికులకు అధికారంలోకి వస్తే నెలకు రూ.10.వేలా రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని. అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు పిల్లలకు గుడ్లు , కూరగాయలు వడ్డీలకు అప్పు తెచ్చి పిల్లలకు భోజనం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు



ప్రభుత్వం ఏ విధంగా గుడ్లు సరఫరా చేస్తుందో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి గుడ్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.సిలిండర్ సౌకర్యం లేకపోవడంతో కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ కార్మికుల కళ్ళు మసకలు వాడుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సిలిండర్లు ఇవ్వాలని మార్కెట్లో ఒక కోడిగుడ్డు రూ.7 రూపాయలకు విక్రయిస్తున్నారని. కానీ ప్రభుత్వం ఒక విద్యార్థికి రూ.4 చెల్లించడం అన్యాయమని , ఒక్కొక్క విద్యార్థికి రూ.10 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పిచ్చమ్మ, మంగమ్మ,రాములమ్మ, సాయిలమ్మ, గోరమ్మ, అస్లీ, అలివేల, మౌనిక,తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన అఖిలపక్షం

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతి నిధి: సోమవారం ఐ.డి. ఓ.సి. లోని ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని, వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని ఫిర్యాదు దారునికి పంపటమే కాకుండా నివేదికను తనకు పంపించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం (97) ఫిర్యాదులు



వచ్చాయి. వచ్చే వారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ అమలు వచ్చేవారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఆదేశించారు. అందుకు అవసరమైన లాగిన్ లు, శిక్షణ కార్యక్రమం ఈ వారంలో పూర్తి కావాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

**– శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఆశించాను.**
**– శ్రీశైలం హైడల్ ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి సమీక్ష.**







తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 24): ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్న తెలుగు వారి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, శ్రీశైల మల్లికార్జున, బ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యుల తో పాటు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఋతుపవనాలు బలంగా వీచాలని, పంటలు సమృద్ధిగా పండాలని శ్రీశైల మల్లికార్జున స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. కరువు కాటకాలు అనేవి లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఋతుపవనాలు రాకముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన పర్యటన ఉద్దేశం అన్నారు. నాటి కాంగ్రెస్ పెద్దలు ముందుచూపుతో నిర్మించిన బహుళార్థక ప్రాజెక్టుతో మన జీవితాల్లో వెలుగులు నిండాయని. అమర జీవులకు నివాళులు అన్నారు. శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా అత్యధిక స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు, 2029-30 వరకు కావలసిన విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమంలో పలు సమస్యలపై కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన అఖిలపక్షం



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, కొత్తగా వచ్చిన కలెక్టర్ కి ఆహ్వానం పలుకుతూ, వనపర్తి లో తిష్ట వేసిన సమస్యలు, పలు అక్రమాలపై మొత్తంగా అంశాలపై ప్రజావాణిలో వినతి పత్రాలు ఇచ్చిన సందర్భంగా, ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అక్రమాలు వెలికి తీయాలనిమాతా శిశు సంరక్షణ అంబులెన్సు, ఇతర సామాగ్రి అమ్ముకున్న దానిపై, కార్మికుల వేతనాలు గోల్ మాల్ పైన మాజీ ఎమ్మెల్యే జయరాములు పేరుపై ఉన్న ప్రభుత్వ అతిథి గృహాన్ని వెంటనే పునః ప్రారంభించాలని పాత బస్టాండు లో అన్ని షేపులు తీసివేసి చైనా బజారు ఒక్కటే ఉంచడంపై, దానికి కొత్త బస్టాండులో స్థలం ఇచ్చినా కూడా కొందరు స్వార్ధపరులు వారితో కుమ్మక్కై దాన్ని ఖాళీ చేయకుండా ఉంచడంపై వెంటనే పాత బస్టాండు పున ప్రారంభించాలని. మున్సిపాలిటీలో తయ్ బజార్ మరియు ఇతర వసూళ్లలో గోల్మాల్ పై ఫిర్యాదు ఎలాంటి టెండర్లు లేకుండా చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించే అవకాశం కలిగించాలని, ఇంకా పలు అంశాలపై కలెక్టర్ అవగాహన చేసుకుని వాటిపై ఎంక్వయిరీ చేయించి వనపర్తి ప్రజలకు సేవ చేయాలని కోరుతూ ఈ డిమాండ్లపై ఒక నెల రోజులు టైం ఇచ్చి కాకపోతే కార్యాచరణ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, చందు, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్, అంజి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రజావాణిలో దరఖాస్తు

**– ప్రైవేట్ కళాశాలల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు విజ్ఞప్తి**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,24 : రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం గత 03 సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలలు ఆర్థికంగా నష్టాల్లో మునిగిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. ఈ నెల 19,న హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర స్థాయిలో శాంతి దీక్ష చేసినా ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు. నిధుల విడుదల, లేదా ప్రభుత్వం నిధులు విడుదల చెసే వరకు విద్యార్థుల నుండి పూర్తి ఫీజు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాల సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండంట్ యదా రామకృష్ణ, శాతవాహన యూనివర్సిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, నలంద డిగ్రీ కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్, జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షులు, కోరుట్ల అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, జగిత్యాల శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మునిపట్ల రాజేందర్, మెట్టుపల్లి వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండంట్ వేణుగోపాల్ లు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కాలేజీకి మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ 25వేల రూపాయల విలువగల సీలింగ్ ఫ్యాన్లు అందజేత.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 24: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి నూతనంగా మెదక్ నుండి రామాయంపేటకు తరలించిన వచ్చిన తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల డిగ్రీ కాలేజీకి రామాయంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీ పల్లె జితేందర్ గౌడ్ విద్యార్థినిలకు ఇబ్బందికరంగా ఉన్నందున ప్రిన్సిపాల్ దృష్టికి తెచ్చినందున చైర్మన్ తన స్వతాగా 25 వేల రూపాయల విలువ గల సీలింగ్ ఫ్యాన్లు ఆన్లైన్లో తెప్పించి పది ఫ్యాన్లు ప్రిన్సిపాల్ శిరీష వైస్ ప్రిన్సిపాల్ సబితా గార్లకు తన సిబ్బంది ద్వారా అందజేయడం జరిగింది. అదే మాదిరిగా ప్రిన్సిపాల్ మున్సిపల్ బోర్ నుండి వాటర్ సౌకర్యం ఏర్పాటు చేసినందుకు మున్సిపల్ చైర్మన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సోమవారం ఉదయం 11.30 గంటలకు మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించనైనది. ఇట్టి సమావేశానికి చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ అధ్యక్షతన పలు అభివృద్ధి పనుల ఆమోదం పొందనైనది. అత్యవసర విభాగం క్రింద సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణ వీధులలో దోమల మందు పిచికారీ, ఫాగింగ్, బ్లీచింగ్ లతో పాటు త్రాగు నీటి సమస్య వీధి దీపాల మరమ్మతులు,15 వ ఆర్థిక సంఘం నిధులనుండి ప్రతి వార్డుకు 10.00 లక్షల చొప్పున పలు అభివృద్ధి పనులకు తీర్మానించిఆమోదించనైనది. ఇట్టి సమావేశంలో వైస్ చైర్మన్,కమిషనర్, మేనేజర్,ఏ.ఈ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమన అబినంధన సభ కార్యక్రామాంలో పాల్గొన్న డా.పట్లోల్ల. సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్

తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 24: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బచ శ్రీనివాస్ ఉద్యోగ విరమణ అభినందన సభ వేడుకల్లో పాల్గొన్న డా. పట్లొల్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ మరియు వారి వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు గుండు లక్ష్మణ్ గారు,బొజి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు, పోచయ్య,తుకారాం తదితరులు పాల్గొన్నారు



# సినిమా



## 'కల్కి' టికెట్ ధరల పెంపు

మరో 4 రోజుల్లో ప్రభాస్ కల్కి సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు ట్రైలర్‌లు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఈ సినిమాకు సంబంధించి స్పెషల్ షోలు వేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర హోంశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ జితేందర్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్పెషల్ షోలు నిర్వహించుకునేందుకు ఈ నెల 27 నుంచి వచ్చేనెల 4 వరకు అనుమతులు ఇవ్వాలని ఆ చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ రాష్ట్ర హోంశాఖను కోరగా.. ఐదు షోలు వేసేందుకు, టికెట్ ధర రూ.200 పెంచుకునేందుకూ హోంశాఖ వారికి అనుమతులు ఇచ్చింది. అలాగే రూ.75, రూ.100 టిక్కెట్ల ధరలనూ పెంచుకునేందుకూ అనుమతులు ఇచ్చింది. ఇక పెరిగిన ధరలను బట్టి టికెట్ల రేట్లను చూసుకుంటే.. బెనిఫిట్ షోల రేట్లు.. సింగిల్ స్క్రీన్ థియేటర్‌లలో రూ.377 గా.. మల్టీప్లెక్స్‌లలో రూ.495 గా ఉండబోతుంది. ఇక బెనిఫిట్ షో అనంతరం రెగ్యులర్ షోల రేట్లు సింగిల్ స్క్రీన్ థియేటర్‌లలో రూ.265 ఉండగా.. మల్టీప్లెక్స్‌లలో రూ. 413 గా నిర్ణయించారు. అయితే టికెట్ల పెంపు వలన మూవీ ఎఫెక్ట్ పడుతుందా అని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. ఇంతకుముందు ఇద్దరు కలిసి సినిమాకి వెళితే రూ.500 అయ్యేవి. ఇప్పుడు ఒక్కరికే రూ. 500 అవ్వబోతున్నాయి అంటూ మూవీ లవర్స్ ఆందోళన చెందుతున్నారు.



## షారుఖ్‌ఖాన్‌తో సమంత?

బాలీవుడ్ స్టార్ యాక్టర్ షారుఖ్‌ఖాన్‌కు ప్రపంచ్యవాప్తంగా ఫ్యాన్ బేస్ ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ బీటౌన్ బాద్‌షా అభిమానుల్లో స్టార్ సెలబ్రిటీలు కూడా ఉంటారు. వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం సమంత కింగ్ ఆఫ్ రొమాన్స్‌కు సామ్ వీరాభిమాని అని తెలిసిందే. ఓ ఇంటర్వ్యూలో తనకు షారుఖ్‌ఖాన్ తో కలిసి పనిచేయాలని ఉందని కూడా చెప్పింది. ఎప్పటినుంచో సామ్ మనసులో ఉన్న కోరిక నెరవేరనుందా..? అంటే అవుననే అంటున్నాయి తాజా వార్తలు. షారుఖ్‌ఖాన్ సినిమాలో నటించే ఛాన్స్ కొట్టేసిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం రాజ్‌కుమార్ హిరానీ దర్శకత్వంలో షారుఖ్ ఖాన్ చేయనున్న సినిమాలో సామ్‌ను తీసుకుంటున్నారని బీటౌన్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే రాజ్‌కుమార్ హిరానీతో సమంతకు ఇది మొదటి సినిమా కానుండగా.. డంకీ తర్వాత షారుఖ్‌ఖాన్ రెండో మూవీ కానుంది. ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏం రాకున్నా మూవీ లవర్స్, అభిమానులు మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ మూవీ అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే దేశభక్తి నేపథ్యంలో రానున్న మరో యాక్షన్ ప్యాక్డ్ సినిమా కానుందట. మరి దీనిపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. సమంత ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటిస్తుందని తెలిసిందే.



## ఓవర్ చేయకురోయ్.. నీ దిష్టే తగిలేలా ఉంది!

మాస్ మహారాజ్ రవితేజ ఈ ఏడాది 'ఈగల్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఈ సినిమా ప్రేక్షకులకు అంతగా చేరుకోలేదు. తదుపరి చిత్రాలు బంపర్ హిట్ కావాలని రవితేజ కృషి చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. తాజాగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'మిస్టర్ బచ్చన్' సినిమా చేస్తున్నారు. 'నామ్ తో సునా హోగా ' అనేది ఈ సినిమా ట్యాగ్ లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రవితేజ, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో గతంలో షాక్, మిరపకాయ్ చిత్రాలొచ్చాయి. ఈ సినిమాతో హ్యాట్రిక్ కొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. బాలీవుడ్ హిట్ మూవీ రైడ్ కు రీమేక్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఇటీవల విడుదల చేసిన టైటిల్ పోస్టర్ ఆకట్టుకుంది. అందులో అమితాబ్ పోజ్‌లో కనిపించి అలరించాడు రవితేజ. ఇందులో ఆయన అమితాబ్‌కు ఫ్యాన్ గా కనిపిస్తారు. తాజాగా ఓ చిత్ర బృందం ఓ షో రీల్ విడుదల చేశారు. ఎలాంటి డైలాగ్స్ లేకుండా కేవలం యాక్షన్ సీక్వెన్స్‌తో ఈ షో రీల్ సాగింది. ఈ సినిమాలో ఓ సాంగ్ షూటింగ్ కోసం చిత్ర యూనిట్ కాశ్మీర్‌కు వెళ్ళింది. షూటింగ్ స్పాట్‌లో రవితేజ ఫోటో పోస్ట్ చేసి "ప్రపంచకంలో అందరికి వయసొస్తుంది. ఒక్క అన్నయ్యకి తప్ప' అంటూ కాశ్మీర్ లోయలో అద్భుతంగా షూటింగ్ చేశాం. త్వరలో హైదరాబాద్‌లో ల్యాండ్ అవుతాం' అని హరీష్ శంకర్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు రవితేజ రియాక్ట్ అయ్యారు. "ఓవర్ చేయకురోయ్.. నీ దిష్టే తగిలేలా వుంది' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం వీరిద్దరి సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## మూవీ లవర్స్ గెట్ రెడీ

### మరో భాషలో వెంకటేశ్ సైంధవ్

టాలీవుడ్ హీరో వెంకటేశ్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం సైంధవ్ వెంకటేశ్ 75వ సినిమాగా యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన ఈ మూవీకి శైలేష్ కొలను దర్శకత్వం వహించాడు. ఈ ఏడాది జనవరి 13న సంక్రాంతి కానుకగా థియేటర్లలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ వెంకీ అభిమానులను నిరాశపర్చింది. బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయింది. మరోవైపు డిజిటల్ ప్లాట్‌ఫాంలో కూడా పలు దక్షిణాది భాషల్లో స్ట్రీమింగ్ అవుతుండగా.. సేమ్ సీన్ రిపీట్ అవుతుంది. ఇక తాజాగా మరో భాషలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అవుతున్నాడు సైంధవ. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం జియో సినిమాలో ఇంగ్లిష్ సబ్‌టైటిల్స్‌తో అందుబాటులో ఉంది సైంధవ్. అంతేకాదు సైంధవ్ హిందీ వెర్షన్ కలర్స్ సినీప్లెక్స్ ఛానల్‌లో ఇవాళ రాత్రి 8 గంటలకు ప్రసారం కానుంది. మరి ఉత్తరాది ప్రేక్షకులు సైంధవ్‌ను ఎలా రిసీవ్ చేసుకుంటారనేది చూడాల్సి ఉంది. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్ మిషన్ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాలో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా, రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీవుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో కనిపించారు.





## మరో భాషలో ఫహాద్ ఫాజిల్ ఆవేశం

మలయాళం నటుడు ఫహాద్ ఫాజిల్ నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'ఆవేశం'. ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్?టైనింగ్?గా వచ్చిన ఈ చిత్రం ఏప్రిల్ 11న విడుదలై సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా దాదాపు రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. గ్యాంగ్‌స్టర్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రానికి ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహించారు. ఇక ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఓటీటీలో ఈ సినిమాకు వచ్చిన ఆదరణతో ఈ మూవీని ఇతర భాషలలో కూడా డబ్ చేస్తున్నారు. ఇప్పటికే హిందీ వెర్షన్‌కు సంబంధించి పనులు పూర్తవ్వగా ఆవేశం హిందీ వెర్షన్ డిస్నీం హాట్?స్టార్ వేదికగా జూన్ 28వ తేదీన స్ట్రీమింగ్?కు రానుంది. అయితే తాజాగా ఈ మూవీని తెలుగులో కూడా తీసుకురానున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్ర తమిళ వెర్షన్ కూడా ఇప్పటికే రెడీ అవ్వగా అమెజాన్ ప్రైమ్ వీడియోలోనే త్వరలో విడుదల కానున్నట్లు సమాచారం. ఇక దీనితో పాటు తెలుగు వెర్షన్‌ను కూడా మేకర్స్ విడుదల చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. 'మంజుమ్మల్ బాయ్స్', 'ప్రేమలు', 'దిగోట్‌లైఫ్' సినిమాల తర్వాత ఆ రేంజ్‌లో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ చిత్రం.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net